# క్రషర్ మిల్లును మూసివేయాలి

నెల్లికుదురు తహసీల్దార్ రాజుతో మాట్లాడుతున్న తండావాసులు

నెల్లికుదురు, మార్చి 20 : తండా వాసులకు ఇబ్బందికరంగా మారిన మండలంలోని నల్ల గుట్టతండా సమీపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర క్రషర్ మిల్లును తక్షణమే మూసి వేయాలని తండావాసులు డిమాండ్ చేశారు. క్రషర్ మిల్లును మూసి వేయాలని కోరుతూ బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. తహసీల్దార్ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు తండావాసులు మాట్లాడుతూ.. క్రషర్ మిల్లు నిర్వహణలో భాగంగా మిల్లు యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా బాంబులు పేలుస్తున్నారని, దీంతో సమీపంలోని గుడిసెలు, గోడలు దెబ్బతింటున్నాయన్నారు. తమ ఇబ్బందులను తహసీల్దార్, తహసీల్దార్ ద్వారా మైనింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్రషర్‌మిల్లును మూసి వేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తండావాసులు గుగులోత్ హచ్చు, వెంకన్న, విజయ్, శంకర్, గోపా, పూల్‌సింగ్, రవి పాల్గొన్నారు.

# రైతులకు అన్ని విధాలా సహకరిస్తాం..

గూడూరు, మార్చి 20 : రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని పీఏసీఎస్ చైర్మన్ చల్లా లింగారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పీఏసీఎస్ కార్యాలయంలో నిర్వహించిన మహాజన సమావేశంలో ఆయన లింగారెడ్డి మాట్లాడుతూ..సంఘంలో 6,937 మంది సభ్యులు ఉన్నారని, ఇప్పటి వరకు రూ.6.69 కోట్ల రుణాలను రెన్యువల్ చేశామన్నారు. ఈ సంవత్సరంలో 130 మంది రైతులకు రూ.1.04కోట్ల రుణాలు ఇచ్చామని తెలిపారు. 1394 మంది రైతులతో ఎల్‌టీ, ఎస్‌వోఎస్ లతో కలిపి రూ.7.87కోట్ల పరపతి వ్యాపారం నిర్వహిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో రైతులకు తగినంత యూరియా అందుబాటులో ఉంచుతామన్నారు. సంఘానికి ఆదాయం పెంచేందుకు సంఘం తరపున పాకాల ఏరు పక్కన ఉన్న భవనాన్ని ఫంక్షన్ హాల్‌గా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో సూపర్ మార్కెట్ కూడా ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. డీసీసీబీ బ్యాంకు మేనేజర్ చైతన్య, సూపర్‌వైజర్ మోహన్, ఉపాధ్యక్షుడు వేం శ్రీనివాస్‌రెడ్డి, సంఘ డైరెక్టర్లు ఎడ్ల రమేశ్, యాకూబ్‌పాషా, జయపాల్, యాకయ్య, బాల్య, కృష్ణ, యాకాంబ్రం పాల్గొన్నారు.

# పోరాట యోధుడు ఠానూనాయక్

ఠానూనాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సేవాలాల్ సేన నాయకులు

మహబూబాబాద్ రూరల్, మార్చి 20 : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ఠానూనాయక్ పేదల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేశారని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ వెంకన్న అన్నారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు గుగులోత్ నందులాల్ అధ్యక్షతన ఠానూనాయక్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ .. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం నిజాం రజాకార్ల ఆగడాల నుంచి ప్రజలను ఠానూనాయక్ కాపాడినట్లు తెలిపారు. పేద హక్కుల సాధన కోసం ఎంతటి కష్టమైనా ఎదురించి పోరాటం చేశాడని, నేటి యువత ఠానూనాయక్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో మోతిలాల్, రాంబాబు, పద్మబాయి, సురేష్, స్రవంతి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి సహకరించాలి

తొర్రూరు, మార్చి 20 : మహబూబాబాద్ రహదారిలోని కేవీబీ నగర్‌లో హరి హర క్షేత్రం అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో ఉన్న రమా సత్యనారాయణస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కన్వీనర్‌గా చీదర వీరన్నను నియమించినట్లు ఆలయ కమిటీ బాధ్యుడు దారం ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొర్రూరు పరిసర ప్రాంతం లో మొదటి సారిగా ఆలయ ప్రాంగణంలో సత్యనారాయణ స్వామి ఆలయాన్ని ఏర్పా టు చేశామని, అభివృద్ధికి భక్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వల్లపు మధు, కాంతలా సోమిరెడ్డి, ఇమ్మడి రాంబాబు, వనమాల సురేశ్, మాశెట్టి అశోక్, తల్లాడ హీరాధర్, బిజ్జాల వెంకటరమణ, రేగురి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కల్యాణం.. కమనీయం

## వైభవంగా పార్వతీ రామలింగేశ్వరస్వామి వివాహ వేడుక

కురవి : హాజరైన భక్తులు


కురవి: మాంగళ్యాన్ని భక్తులకు చూపుతున్న పండితులు

కురవి, మార్చి 20 : కురవి పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం బుధవారం అంగరంగవైభవంగా జరిగింది. కురవి మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి అంతరాలయం శివాలయంలో అశేష భక్త జనం హాజరుకాగా పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి కల్యాణ తంతును వేద పండితులు నిర్వహించారు. ప్రత్యేక పూర్ణాభిషేకం అనంతరం గణపతి, నవగ్రహ దిక్పాలక రుద్రహోమం నిర్వహించారు. పండితులు శాస్త్రోయుక్తంగా కల్యాణ తంతు జరిపించారు. శివాలయ అభివృద్ధి దాత పొన్నాల సందీప్ కుటుంబ సభ్యులు, ఆలయ చైర్మన్ కొర్ను రవీందర్‌రెడ్డి, ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్‌గౌడ్, చిన్నం గణేశ్, జనార్దన్‌రెడ్డి, భిక్షపతి, సంజీవరెడ్డి, సోమ్లా, కార్యనిర్వహణాధికారి సత్యనారాయణ పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను వీరభద్రస్వామివారి ఆలయం నుంచి మేళతాళాలతో శివాలయానికి తీసుకొచ్చారు. లక్ష్మీగణపతి రుద్రహోమం, పూర్ణాహుతి గావించారు. అనంతరం స్వామివారి, అమ్మవారి ఉత్సవ విగ్రహాలను శివాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక మీదకు తీసుకొచ్చారు. గణపతి పూజ, పుణ్యాహవచనం, సంకల్పపూజ, మండప శుద్ధి చేశారు. స్వామివారికి, అమ్మవారికి కంకణ, బాసికాధారణ గావించారు. ఆలయం నుంచి వచ్చిన పట్టుబట్టలను స్వామివారికి, అమ్మవారికి సమర్పించారు. జిలుకర బెల్లం అనంతరం వేదపండితులు నిర్ణయించిన సుమూహూర్తాన మాంగళ్యధారణ కావించారు. ముత్యాల తలంబ్రాలు పోసుకోవడంతో కల్యాణ తంతు ముగిసింది. పూజారులు భక్తులకు ఆశీర్వచనం తెలిపారు. స్వామి దర్శనం తర్వాత భక్తులందరికీ ప్రసాదం అందజేశారు. హాజరైన భక్తులు స్వామివారి కల్యాణ తలంబ్రాలను తీసుకుని తమ ఇండ్లకు తిరుగు పయనమయ్యారు. కల్యాణ బ్రహ్మోత్సవాలు ఈనెల 7వ తేదీ గురువారం అంకురార్పణతో మొదలైన 16రోజులపాటు ఏకధాటిగా కొనసాగి, ఈనెల 22వ తేదీ శుక్రవారంతో ముగియనున్నాయి.

# అనంతాద్రిలో నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

## ఈ 26 వరకు నిర్వహణ

అనంతాద్రి వేంకటేశ్వర ఆలయం

మహబూబాబాద్ రూరల్, మార్చి 20 : మహబూబాబాద్ పట్టణ శివారులోని అనంతాద్రి దేవాలయంలో గురువారం నుంచి ఈ నెల 26 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. 21న విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవాచనం, రక్షాబంధనం, మృత్య గ్రహణం, రుత్విక్‌కరణం, అంకురారోహణ, తీర్థప్రసాద గోష్టి, 22న అగ్నిప్రతిష్ఠ, యాగశాల ప్రవేశం, నిత్యపూర్ణాహుతి, గరుడ ప్రసాదం, బలి హరణ, 23 న శ్రీ హయాగ్రీవ ఇష్టి, నిత్యహనన, గోష్ఠి పూజ కార్యక్రమం, 24న లక్ష్మీనారాయణ నిత్యపూర్ణాహుతి, 25న చతుస్థానార్చన, వేద విన్నపం, శ్రీవారి కల్యాణ మహోత్సవం, ఇతర పూజలు, 26న మహాసుదర్శనీష్ఠ, చక్ర తీర్థోత్సాహం, వసంతోత్సాహం, విష్ణు సహస్రనామ పుష్పయాగం, పవళింపుసేవ వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై బ్ర హ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ కోరింది. భక్తుల కోసం అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది.

# ఎన్నికల నిబంధనలు పాటించాలి

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్, మార్చి 20 : ఎన్నికల కోసం ప్రచురించే కరపత్రాలు, ఇతర సామగ్రిని నిబంధనల మేరకు ప్రింట్ చేయాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అధికారులు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 127ఏ ప్రకారం కరపత్రా లు, గోడ పత్రికలు, పోస్టర్లపై తప్పనిసరిగా ముద్రించే వారి షాపు పేరు ఉండాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ ఎక్సైడిచర్ కమిటీ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, జడ్పీ డిప్యూటీ సీఈవో నర్మద, డీపీఆర్వో రాజేంద్రప్రసాద్, ప్రింటర్స్ వీరభద్రాచారి, యాకూబ్‌రెడ్డి, రమేశ్, రాజు, వీఎన్ చారి పాల్గొన్నారు.

## ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

చిన్నగూడూరు, మార్చి20 : పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని మరిపెడ సీఐ హతీరాం సూచించారు. మండల కేంద్రంలోని పీఎస్‌ను బుధవారం ఆయన సందర్శించారు. రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎన్నికల వేళ గ్రామాల్లో ఎలాంటి గొడవలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రౌడీ షీటర్లను బైండోవర్ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్జెక్ట్ నైపుణ్యాలు పెంచుకోవాలి

## డీఈవో రామారావు

మహబూబాబాద్ రూరల్, మార్చి 20 : కాలాన్ని వృథాను చేయకుండా విద్యార్థులు వివిధ సబ్జెక్ట్‌లపై నైపుణ్యాన్ని పెంచుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. బుధవారం పట్టణ శివారులోని అనంతారం ఆదర్శ మోడల్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాన్ని ఎందుకుని పట్టుదలతో చదివి సాధించాలన్నారు. ప్రధానంగా మ్యాథ్స్, సైన్స్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉపాధ్యాయులు వెనకబడిన విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అమరావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న డీఈవో రామారావు


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-323227

ఉచిత వైద్య శిబిరం

★మార్చి 22, 23 శుక్ర, శనివారం ఉచితంగా డెంటల్ OP చూడబడును. ఉచితంగా డెంటల్ మందులు ఇవ్వబడును. యోగనంద హాస్పిటల్, DLR గార్డెన్ ప్రక్కన, ములుగు. సెల్: 7901234546.
NTW-322934

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

CHANGE OF SURNAME
I, THALLURI KRISHNAIAH S/o Bhadraiah R/o Warangal My surname Wrongly Entered as Talluri, instead of THALLURI in my SSC Memo. My name is well known as THALLURI @ TALLURI KRISHNAIAH.

WANTED

jobs Apply Now!

★BS ఇన్‌ఫ్రా డెవలపర్స్ కంపెనీలో పనిచేయుటకు చురుకైన రిసెప్షనిస్ట్, బిజినెస్ డెవలపర్స్, అసిస్టెంట్ మేనేజర్స్, జనరల్ మేనేజర్స్ (స్త్రీలు/పురుషులు) అర్జెంటుగా కావలెను. VRS వారికి కూడా ప్రాధాన్యత ఇవ్వబడును. Cell: 7799777394
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

మృతుడి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీ కవిత

# మృతుడి కుటుంబానికి పరామర్శ

మహబూబాబాద్ రూరల్, మార్చి 20 : టీఎస్ పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రీనారాయ ణ తండ్రి సత్యనారాయణ ఇటీవల మృతి చెందారు. ఎంపీ మాలోత్ కవిత బుధవారం పట్టణంలోని వారి నివాసానికి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సత్యనారాయణ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహబూబ్ పాషా పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ లేకపోవడంతో పడిగాపులు

## రిజిస్ట్రార్ లేకపోవడంతో ప్రజల అవస్థలు

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పడిగాపులు కాస్తున్న ప్రజలు

మహబూబాబాద్, మార్చి 20 : సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట బుధవారం రిజిస్ట్రేషన్ చేయించుకొనేందుకు వచ్చిన ప్రజలు పడిగాపులు గాచారు. బుధవారం జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఉదయం నుంచి దాదాపు మధ్యాహ్నం 3.30 గంటల వరకు వేచి చూసి వెనుదిరగాల్సి వచ్చింది. సబ్ రిజిస్ట్రార్ అందుబాటులో లేని పక్షంలో కార్యాలయంలో ఇంకొకరికి ఇన్‌చార్జి బాధ్యతలు ఇవ్వాలని రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన ప్రజలు ఆరోపించారు. ఒకవేళ సబ్ రిజిస్ట్రార్‌కు అత్యవసర పనులుంటే ప్రకటన ద్వారా తెలిపి, సెలవు పెట్టాలన్నారు. ఇక్కడ పనిచేస్తున్న సబ్ రిజిస్ట్రార్ నిబంధనలకు నీళ్లు వదిలి ఇష్టారాజ్యంగా కోర్టు కేసులంటూ కార్యాలయానికి ప్రజలను ఇబ్బందిపెట్టడం సరికాదన్నారు. మళ్లీ ఇలాంటి పునరావృతం కాకుండా అధికారులు సంబంధి సబ్ రిజిస్ట్రార్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బొడ్రాయి ప్రతిష్ఠాపనకు ఎన్నారై విరాళం

గార్ల, మార్చి20: తాను పుట్టిన ఊరిలో బొడ్రాయి, ధ్వజస్తంభం ప్రతిష్ఠాపనకు ఓ ఎన్ఆర్ఐ రూ.5లక్షల విరాళం అందజేశారు. గార్ల మండలం గాలపురం గ్రామానికి చెందిన బత్తుల నర్సయ్య, అనసూర్యమ్మ దంపతుల కొడుకు బత్తుల సత్యనారాయణ 20 సంవత్సరాల క్రితం అమెరికాకు వెళ్లి, అక్కడే స్థిరపడ్డాడు. కాగా, గోపాలపురంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన జరుపుతున్నామని, ఆర్థికసాయం అందించాలని మాజీ ఎంపీటీసీ వెంకటరమణ ఫోన్ ద్వారా ఆయనను సంప్రదించగా, వెంటనే స్పందించిన సత్యనారాయణ రూ.5లక్షల విరాళాన్ని ప్రకటించారు. బుధవారం బొడ్రాయి కమిటీ బ్యాంకు ఖాతాలో జమచేశారు. దింతో ఆయన కుటుంబ సభ్యులకు గోపాలపురం గ్రామస్తులు అభినందనలు తెలిపారు. గ్రామ పెద్దలు తెల్లబోయిన వెంకటరమణ, దనియాకుల రాజకుమారి, ఇమ్మడి గోవింద్, బొజ్జ ఉపేందర్, హన్మంతరావు, శంకర్, శ్రీను, జడ శ్రీనివాసరావు, మహేశ్, వెంకన్న పాల్గొన్నారు.

# గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 20 : గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని మాధవాపురం అంగన్‌వాడీ సెక్టార్ సూపర్‌వైజర్ పద్మావతి అన్నారు. బుధవారం మండలంలోని మల్యాల అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒకటి నుంచి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు గుడ్లతోపాటు ఆకు కూరలను పెట్టాలన్నారు. ఏఎన్ఎం శకుంతల, టీచర్లు పాల్గొన్నారు.

# వాహనాల వేలంలో రూ.5.12 లక్షల ఆదాయం

గూడూరు, మార్చి 20 : ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గూడూరు ఎక్సైజ్ కార్యాలయంలో బుధవారం వేసిన వేలంలో ప్రభుత్వానికి రూ.5,12,080 ఆదాయం వచ్చినట్లు ఎక్సైజ్ సీఐ భిక్షపతి తెలిపారు. గుడుంబా, బెల్లం రవాణా చేస్తూ పట్టుబడిన వాహనాలను వేలం వేశామని, గూడూరు, నర్సంపేట, భూపాలపల్లి, మహబూబాబాద్, హనుమకొండ ప్రాంతాలకు చెందిన 80 మంది వేలంలో పాల్గొని తొమ్మిది వాహనాలు కొనుగోలు చేశారని తెలిపారు. వాహనాల అమ్మకం ద్వారా రూ.4,34,500, జీఎస్టీ ద్వారా రూ.77, 580 వచ్చినట్లు తెలిపారు.

ప్రాజెక్ట్ తయారు చేసిన విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

# జిజ్ఞాస రాష్ట్రస్థాయి పోటీలకు స్టడీ ప్రాజెక్ట్

మహబూబాబాద్ రూరల్, మార్చి 20 : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్ష శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ యుగేంధర్ పర్యవేక్షణలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న బీ నవ్య, అఖిల, ఉదయశ్రీ, ఉష, సాయిరాం, వీరాసింగ్ 'గ్రీన్ సింథసిస్ ఆఫ్ సిల్వర్‌నానో పార్టికల్స్ యూసింగ్ అజాడిరక్త ఇండికా' అనే అంశంపై చేసిన ప్రాజెక్ట్ జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్‌కు ఎంపికైందని కళాశాల ప్రిన్సిపాల్ రాజుత తెలిపారు. ప్రాజెక్ట్ తయారు చేసిన విద్యార్థులను కళాశాల అధ్యాపక బృందం అభినందించింది.

# ప్రజాస్వామ్యంలో ఓటు విలువైనది

కురవి, మార్చి 20 : ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని డీఆర్‌డీవో పురుషోత్తం అన్నారు. కురవి మండల కేంద్రంలోని నాగార్జున స్కూల్ ఆవరణలో లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి స్వీప్ ఆధ్వర్యంలో ఓటర్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రవి, తహసీల్దార్ సునీల్‌రెడ్డి, ఏపీఎం సత్యనారాయణ, సీసీలు వేముల రామారావు, కృష్ణయ్య, సతీశ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు అలైఖ్య పాల్గొన్నారు.

# ఇండోర్ స్టేడియం కోసం స్థల పరిశీలన

చెక్‌పోస్టు వద్ద రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

డోర్నకల్, మార్చి 20 : డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలో ఇండోర్ స్టేడియం నిర్మాణం కోసం స్థలాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోపో బుధవారం పరిశీలించారు. టీయూఎఫ్ఐడీఎస్ నిధులు రూ.10 కోట్లతో మున్సిపాలిటీ పరిధిలోని యాదవనగర్‌లో డైనేజీ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం డోర్నకల్ చెక్‌పోస్టును తనిఖీ చేశారు. వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. బంజర గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను పరిశీలించారు. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని కార్యదర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ అహ్మద్, పంచాయతీ కార్యదర్శి అన్వర్ పాల్గొన్నారు.

# ఏఈగా ప్రవీణ్ బాధ్యతల స్వీకరణ

దంతాలపల్లి, మార్చి 20: దంతాలపల్లి మండల విద్యుత్ శాఖ ఏఈగా మంగళపల్లి ప్రవీణ్ బాధ్యతలు స్వీకరించారు. భూపాలపల్లి జిల్లా మహాముత్తారంలో పనిచేస్తున్న ప్రవీణ్‌ను దంతాలపల్లికి బదిలీ చేయగా, బుధవారం మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఏఈ ప్రవీణ్‌కు సిబ్బంది స్వాగతం పలికారు.

# వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించాలి

పెద్దనాగారం సబ్‌స్టేషన్‌ను పరిశీలించి వివరాలు అడుగుతున్న సీఎండీ వరుణ్‌రెడ్డి

నర్సింహులపేట, మార్చి20 : వేసవిలో వ్యవసాయానికి అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని ట్రాన్స్‌కో సీఎం డీ వరుణ్‌రెడ్డి విద్యుత్ అధికారులకు సూచించారు. బుధవారం మండలంలోని పెద్దనాగరం విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ.. సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లలో మరమ్మతులుంటే తక్షణమే చేయించాలన్నారు. వ్యవసాయానికి నాణ్యమైన త్రీఫేస్ కరెంటు 24 గంటలు అందించేలా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అంతరాయం కలుగొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ నరేశ్, డీఈలు అనీల్, మధుసూదన్, ఏడీఏ లోక్‌నాథ్‌రెడ్డి, ఏఈలు పాండు, అజయ్ పాల్గొన్నారు.

# ప్రకృతి సంపదను సంరక్షించుకోవాలి..

పెద్దవంగర, మార్చి20 : ప్రకృతి సంపద, వనరులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని హెచ్ఎం బీ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించగా, వాటిని ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రకృతి సంపద, పశు పక్ష్యాదులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజలింగం, సదయ్య, తఖీపాషా, యాకన్న, అంజయ్య, వెంకన్న, గౌరీశంకర్, విజయ్, షౌకత్‌ఆలీ, శ్రీనివాస్, సువర్ణ, కరుణ, హైమ పాల్గొన్నారు.

# వరిలో జాగ్రత్తలు అవసరం

నర్సింహులపేట, మార్చి20 : వరి నాటు వేసినప్పటి నుంచి కోత దశ వరకు సస్యరక్షణ చర్యలు అవసరమని ఇన్‌చార్జి ఏవో రామకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని పడమటిగూడెంలో ఆయన వరి పంటను పరిశీలించి మాట్లాడారు. వరిపంటలో కంకి వచ్చే సమయంలో మొగి పురుగు, కంకినల్లి నివారిస్తే రైతులు మంచి దిగుబడులు పొందవచ్చన్నారు. యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మధురెడ్డి, ప్రతాపరెడ్డి, యాకసాయిలు, రఘు, ఏఈవోలు పాల్గొన్నారు.

# పూసపల్లి కేసును ఎత్తి వేయాలి

గూడూరు, మార్చి20 : ప్రజల పక్షాన పోరాడుతున్న నాయకులపై అక్రమ కేసులు బనాయించడం హాస్యాస్పదమని, వెంటనే కేసులు ఎత్తేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ నాయకుడు గజ్జి లింగయ్య అన్నారు. బుధవారం బొడ్డుగొండ గ్రామంలో పూసపల్లిలో తమ నాయకులపై పెట్టిన కేసులు ఎత్తేయాలని రూపొందించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తమ అగ్రనాయకులపై రాజద్రోహం, అక్రమ ఆయుధాలు కలిగి ఉన్నారని కేసులు నమోదు చేయడం సరికాదని, వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం, భద్రయ్య, ఫరీద్, నర్సియా, రాములు, నర్సింహ, ప్రకాశ్, రమేశ్ పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

గూడూరు, మార్చి20 : విద్యుత్ లైన్ల మరమ్మతు కారణంగా గురువారం మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ప్రణీత్ బుధవారం తెలిపారు. మట్టివాడ, ఊట్ల, శ్రీహనుమాన్ తండా గ్రామాల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతు ఉన్నందున గురువారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

# రేషన్ బియ్యం పట్టివేత

కొత్తగూడ, మార్చి 20 : అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్సై దిలీప్ తెలిపారు. ఎస్సై కథనం ప్ర